## హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు మృత్యువాత పడ్డారు. బైక్ అతివేగంగా నడపడమే ఈ ఘటనకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. బోరబండకు చెందిన ఆకాంక్ష్, రఘుబాబు నిన్న అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళుతున్నారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

## శ్రీవారి దర్శనం...

తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. వారానికి రెండుసార్లు వారి సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించింది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించకపోవడంపై ఇటీవల చర్చ సాగుతోంది.

సూర్యాపేట | శనివారం | 28-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 316 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నేడు అధికారిక లాంఛనాలతో
# మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

- ఉదయం.11.45 గంటలకు నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంతిమ సంస్కారాలు
- సైనిక లాంఛనాలతో తుది వీడ్కోలు
- ఏర్పాట్లు చేయాలని రక్షణ శాఖను కోరిన కేంద్ర హోంశాఖ



న్యూఢిల్లీ,డిసెంబర్27,(నిజం చెపుతాం) మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు రేపు అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. రేపు ఉదయం 11.45 గంటలకు ఆయన అంతిమ సంస్కారాలు ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో జరుగుతాయని తెలిపింది. సైనిక లాంఛనాలతో తుది వీడ్కోలు పలికేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కేంద్ర రక్షణ శాఖను కోరినట్లు ఈ మేరకు ఓ ప్రకటనలో కేంద్ర హోంశాఖ తెలిపింది.

### కేంద్ర కేబినెట్ సంతాపం..

మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర కేబినెట్ సంతాపం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. వచ్చే నెల 1వ తేదీ వరకు ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ మేరకు కేంద్రం ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఈ 7 రోజులపాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోని ఇండియన్ మిషన్స్, రాయబార కార్యాలయాల్లో జాతీయ జెండాను సగం వరకు ఎగురవేయనున్నారు. అంత్యక్రియల రోజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు హాఫ్ డే సెలవు ప్రకటించారు.

### స్మారక స్థలం నిర్మాణం కోసం ప్రధాని మోదీకి ఖర్గే లేఖ...

మన్మోహన్ సింగ్‌కు అంత్యక్రియలు నిర్వహించే ప్రదేశంలో స్మారక స్థలం నిర్మించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీని కోరారు. దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలు అందించిన ఆయన స్మారక స్థలం ఏర్పాటుపై ఉదయం ప్రధానితో ఖర్గే ఫోన్‌లో మాట్లాడారు. ఆ తర్వాత ఈ అంశంపై రెండు పేజీల లేఖను రాశారు. రాజనీతిజ్ఞులు, మాజీ ప్రధానమంత్రులకు అంత్యక్రియలు జరిగిన స్థలంలో వారి స్మారకాలను నిర్మించిన సంప్రదాయాన్ని గుర్తు చేశారు.



## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి
# నివాళులర్పించిన ప్రముఖులు

### నివాళులర్పించిన మోదీ, అమిత్ షా, సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు

- ఢిల్లీకి చేరుకొని నేరుగా మన్మోహన్ సింగ్ నివాసానికి సీఎం
- మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ సీఎం
- మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఢిల్లీ సీఎం అతిశీ, కేజ్రీవాల్

న్యూఢిల్లీ,డిసెంబర్27,(నిజం చెపుతాం) మన్మోహన్ సింగ్ నివాసాని ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు,సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీ సీఎం అతిశీ, మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళి అర్పించారు. ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ లో ఉన్న మన్మోహన్ నివాసంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. కాసేపటి క్రితం మన్మోహన్ నివాసానికి మోదీ, అమిత్ షా వెళ్లారు. ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించిన అనంతరం... ఆయన భార్యతో మోదీ మాట్లాడారు. ఆమెను ఓదార్చారు. మన్మోహన్ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. మరోవైపు, ఈ మధ్యాహ్నం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయల్దేరుతున్నారు. మన్మోహన్ సింగ్ కు చంద్రబాబు నివాళి అర్పించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాజీ ప్రధాని పార్థివదేహానికి నివాళి అర్పించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు.

## గుడ్ బై ఫ్రెండ్...
# మై భాయ్ మన్మోహన్

### - మలేషియా ప్రధాని ట్వీట్

- తాను జైల్లో ఉన్నప్పుడు తన కొడుక్కి స్కాలర్‌షిప్ ఆఫర్ చేశాడన్న మన్మోహన్ సింగ్
- ఆయనతో నా జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచి ఉండిపోతాయన్న మలేషియా ప్రధాని- భారత ఆర్థిక సంస్కరణల- రూపశిల్పి అని ప్రశంస



న్యూఢిల్లీ,డిసెంబర్27,(నిజం చెపుతాం) ఓ కేసులో తాను జైలుకు వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్ తన కొడుక్కి స్కాలర్‌షిప్‌లు ఆఫర్ చేశారని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం గుర్తు చేసుకున్నారు. ఇలాంటి సమయంలో మలేషియన్లకు ఓ విషయం చెప్పాలని, అయితే ఇది తన వ్యక్తిగత జీవితానికి సంబంధించినదని పేర్కొన్నారు. తాను జైల్లో ఉన్న సమయంలో మన్మోహన్ సింగ్ తన పట్ల ఎంతో దయ చూపారని, తన తనయుడికి స్కాలర్‌షిప్ ఆఫర్ చేశాడని, కానీ దానిని తాను తిరస్కరించానన్నారు. కానీ ఇది ఆయనలో మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. తాను జైల్లో ఉన్న చీకటి రోజుల్లో నిజమైన స్నేహితుడిగా అండగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన గొప్ప వ్యక్తి అని, ఆయనతో జ్ఞాపకాలు తన హృదయంలో ఎప్పటికీ నిలిచి ఉండిపోతాయని పేర్కొన్నారు. 'గుడ్ బై ఫ్రెండ్.. మై భాయ్, మన్మోహన్' అంటూ తుది వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. కొంతమంది మన్మోహన్ సింగ్ చేసిన పనులను గుర్తు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా మలేషియా ప్రధాని తాను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మన్మోహన్ తన కుటుంబానికి స్కాలర్‌షిప్ ఆఫర్ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక
# సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ రిజర్వేషన్లపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలి: ఎమ్మెల్సీ కవిత

- బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్న
- బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని మాట తప్పారని విమర్శ



హైదరాబాద్,డిసెంబర్27,(నిజం చెపుతాం) బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్నించారు.



### ఈ నెల 29 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

డిసెంబర్27,(నిజం చెపుతాం) దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల దీక్షల సీజన్ ముగిసింది. నిన్న మధ్యాహ్నం మండల పూజ అనంతరం ఆలయం మూసివేశారు. ఈ నెల 29 వరకు ఆలయం మూసి ఉంచుతామని, తిరిగి మకర విళక్కు సీజన్ కోసం డిసెంబరు 30న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తామని దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. జనవరి 14న మకర విళక్కు పర్వదినం సందర్భంగా లక్షలాదిగా అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలివస్తారు. కాగా, ఈ ఏడాది అయ్యప్పస్వామిని 32,39,756 మంది దర్శించుకున్నారు. గతేడాది 28,42,447 మంది స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## అలాగైతే రేవంత్ రెడ్డి కూడా
# ఏ11 అవుతారు

- సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్నారన్న బీఆర్ఎస్ నేత
- మెదక్ ప్రమాద ఘటనలోనూ రేవంత్ రెడ్డి ఏ11 అవుతాడని వ్యాఖ్య
- రెండు కేసులకు పోలిక ఉందని వివరించిన ఆర్ఎస్పీ



హైదరాబాద్,డిసెంబర్27,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ ఏ11 నిందితుడైనప్పుడు, మెదక్ జిల్లాలోని ఫ్లెక్సీ ప్రమాదం ఘటనలోనూ సీఎం రేవంత్ రెడ్డి ఏ11 నిందితుడే అవుతారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ రెండు ఘటనల్లో వేర్వేరు న్యాయాలు ఉండరాదన్నారు. పైగా ఈ ఘటనల్లో ఉన్న వారు ప్రముఖులేనని... ఒకరు సినిమా స్టార్ అల్లు అర్జున్... ఏఏ అయితే, మరొకరు రేవంత్ రెడ్డి... ఆర్ఆర్ అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు కడుతుండగా షాక్ కొట్టి ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటనలో రేవంత్ రెడ్డి ఏ11గా ఉండాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రెండు కేసుల్లోని పోలికలను ఆయన తెలిపారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం...

### కేటీఆర్ అరెస్టుపై కోర్టు కీలక ఆదేశాలు!



హైదరాబాద్,డిసెంబర్27,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మధ్యంతర బెయిల్ ను తెలంగాణ హైకోర్టు మరో రోజు పాటు పొడిగించింది. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై శుక్రవారం నాడు తెలంగాణ హైకోర్టు విచారించింది. ఈ నెల 21న కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ పై డిసెంబరు 30 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఏసీబీని ఇంతకుముందు ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. దీంతో ఇవాళ ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు ఈ నెల 31 వరకు ల ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.

## మన్మోహన్ సింగ్ అందించిన
# సహకారం మరువలేనిది

### - బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- తెలంగాణ ఏర్పాటు వరకు మన్మోహన్ విశేష సహకారం అందించారన్న కేసీఆర్
- తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్న కేసీఆర్
- ఆర్థిక సంస్కరణల రూపకర్తగా అద్భుతమైన సేవలు అందించారని కితాబు



హైదరాబాద్,డిసెంబర్27,(నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమం సమయం నుంచి రాష్ట్రం ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణల రూపకర్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అద్భుతమైన సేవలు అందించారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం తాము ఉద్యమించిన సమయంలో ప్రతి సందర్భంలోనూ ఆయన మనోధైర్యాన్ని నింపారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్నారు. ఆయనకు బీఆర్ఎస్ తరఫున ఘననివాళి అర్పిస్తున్నామన్నారు. మన్మోహన్ అంత్యక్రియలకు హాజరుకావాలంటూ కేటీఆర్ ను, ఎంపీలను కేసీఆర్ ఆదేశించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్27,(నిజంచెపుతాం):స్వర్గీయ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణాన్ని చింతిస్తూ అశ్రునివాలు అర్పిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం ప్రకటిస్తూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేస్తూ ఆయన కాంగ్రెస్ పార్టీకి దేశానికి చేసిన సేవలు గుర్తుచేస్తూ ఘన నివాళు లు అర్పించారు.భారత దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి ఆర్థిక శాఖ మంత్రిగా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా దేశప్రధానిగా ఈ దేశానికి చేసిన సేవలు గొప్ప పునాదులు వేశాయని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ



చెప్పారు.గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి కరెంటొతు బిక్షపతి నాయక్,కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్,రాసమల్ల యాదయ్య,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ లింగస్వామి,కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్,పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్,తుంబాయి తండా మాజీ సర్పంచ్ జరుపుల కవిత జగన్,కాట్రుతు రవీందర్ నాయక్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు రత్తుపల్లి యాదయ్య,మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు కొల్లోజు భాగ్యమ్మ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,నాతి లక్ష్మణ్ గౌడ్,సింగం కృష్ణ,చిలువేరు అంజయ్య,బల్గూరి శివ,గొల్లూరి నవీన్,చిలువేరు నరసింహ్మా,జక్కల శ్రీశైలం యాదవ్,శ్రీరాములు,చిలువేరు బిక్షమయ్య,నేనావత్ లక్ష్మణ్,కడారి శంకరయ్య,బద్దుల పెంటయ్య,గుండమల్ల బలరాం,కట్ట రాములు,కాట్రూట్ రాములు,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్

సంస్థాన్ నారాయణపురం,మర్రిబావి తండా,డిసెంబర్27,(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని సంస్థాన్ నారాయణపురం మండలం మర్రిబావి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు సభావత్ రాజేందర్ నాయక్ కోరారు. తెలంగాణ రాష్ట్రం, మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని,ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్



రెడ్డి అన్నారు.గతంలో ఎంపీగా,ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉన్న ప్రజా నాయకుడు మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని సభావత్ రాజేందర్ నాయక్ తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి మైనారిటీ నాయకులు ఘన నివాళి

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 27, (నిజంచెపుతాం):భారతదేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మహానేత దేశానికి ఎనలేని సేవలు అందించి భారతదేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ వార్త అత్యంత బాధాకరం.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రాజీవ్ స్మారక భవన్ లో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ ఆరిఫ్,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులుఎస్కే బడేసాబ్,మునుగోడు నియోజకవర్గం మైనారిటీ సెల్ ఇంచార్జీ రఫీ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నియోజక కన్వీనర్ ఎస్కే జానీ బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ కార్యదర్శి మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

## - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 27(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెం లో తేది 29-12-2024 ఆదివారం రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉన్నది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి,ని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీను నాయక్,గణం అంజయ్య,నర్రి లింగస్వామి,నర్రి సత్తయ్య,నర్రి లింగం,తదితరులు,పాల్గొన్నారు.



# డాక్టర్ మూసా అలీ ఖాన్‌కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవారత్న నేషనల్ అవార్డు

మిర్యాలగూడ డిసెంబర్ 27(నిజం న్యూస్) మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా అలీ ఖాన్‌ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవారత్న నేషనల్ అవార్డు -2024కు ఎంపిక చేసినట్లు మనం ఫౌండేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరగనున్న సంవత్సరముగింపు వేడుకల సందర్భంగా ప్రముఖుల చేత ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.సేవలతో విశేష గుర్తింపుడాక్టర్ మూసా అలీ ఖాన్ సామాజిక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విశేష గుర్తింపు పొందారు. ఆయన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా సేవా కార్యక్రమాలను ప్రచారం చేయడంతో పాటు, సామాజిక అంశాలపై చురుకుగా మాట్లాడారు.డాక్టర్ చక్రవర్తి ప్రశంసలుమనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ, "డాక్టర్ మూసా అలీ ఖాన్ చేసిన సేవలు ఆయనను ఈ అవార్డుకు అర్హుడిగా నిలిపాయి. ఆయన సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమాలకు అంకితంగా పనిచేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు," అని ప్రశంసించారు.డాక్టర్ మూసా అలీ ఖాన్ స్పందనఈ సందర్భంగా డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ, "టాలెంట్ ఐకాన్ అవార్డుల్లో గౌరవ ఆత్మీయ అతిథిగా పాల్గొని యువతకు ప్రోత్సాహం ఇచ్చాను. ఇప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవారత్న అవార్డు అందుకోవడం నాకు గర్వకారణం. ఈ అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు




నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని అన్నారు.ఈ కార్యక్రమంలో సినీ నటులు, కళాకారులు, రచయితలు, గాయనీగాయకులు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ అవార్డు డాక్టర్ మూసా అలీ ఖాన్ సేవలకు అక్షర సాక్షిగా నిలుస్తుంది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్ ప్రగాఢ సానుభూతి

మిర్యాలగూడ డిసెంబర్ 27 (నిజం న్యూస్) మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి మున్సిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారత ఆర్థిక వ్యవస్థను తిరోగమన స్థితిలో నుండి పురోగమనంలోకి తీసుకువచ్చేందుకు ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు.ఆర్బిఐ గవర్నర్, ఆర్థిక శాఖ మంత్రి, ప్రతిపక్ష నేతగా రాజ్యసభలో, అలాగే ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. "మన్మోహన్ సింగ్ మృతి పట్ల దేశ ప్రజలంతా శోకసముద్రంలో మునిగిపోయారు. అలాంటి మహానేత మళ్లీ జన్మించడం అనేది అరుదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రోశయ్య, కౌన్సిలర్లు దుర్గ సత్యం, ఖాదర్ భాయ్, సలీం భాయ్, సైదిరెడ్డి, కోల వెంకన్న, మధు, లింగారెడ్డి, దుర్గారావు, అశోక్, అంజయ్య, నాగరాజు, వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "మాజీ ప్రధాని



మన్మోహన్ సింగ్ ఆర్థిక దృష్టి, వివేకం, దేశ సేవాపరమైన భావం ఎప్పటికీ మనందరికి ప్రేరణగా నిలుస్తుంది" అని తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ

- హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ (మిర్యాలగూడ)ఉదారత మిర్యాలగూడ డిసెంబర్ 27 (నిజం న్యూస్)పెద అంబర్పేట్ ప్రాంతంలోని మున్సిపల్ కార్మికులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ స్వెట్టర్లు పంపిణీ చేశారు. చలికాలంలో తెల్లవారుజామునే లేచి పట్టణాన్ని శుభ్రంగా ముస్తాబు చేసే కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారికి సానుకూలతగా ఈ విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ, "చలిలో తెల్లవారుజామున మూడు గంటలకే పని ప్రారంభించే మా కష్టాలను గుర్తించి, స్వెట్టర్లు పంపిణీ చేయడం ఎంతో ఉపశమనం కలిగించింది. భాస్కర్ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు," అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. రాపోలు భాస్కర్ తమ ఉదారతతో




మున్సిపల్ కార్మికులకు ఆపన్నహస్తం అందించారని ప్రశంసలు లభించాయి.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటు

మిర్యాలగూడ డిసెంబర్ 27 (నిజం న్యూస్) ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం లింగం గౌడ్ మట్లాడుతూ దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు.సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కుతుందన్నారు.విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు.దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.మన్మోహన్ సింగ్ గారి చిత్తశుద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా



నిలుస్తుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు బీసీ సంక్షేమ సంఘం ద్వారా ప్రగాఢ సానుభూతి తెలయజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ ఛైర్మన్ రవీందర్ నాయక్, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

# పత్తిపాటి నాగయ్య, జైని సుశీల, కొత్తపల్లి సైదులు లకు నల్లమోతు భాస్కర్ రావు నివాళులు





మిర్యాలగూడ డిసెంబర్ 27 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణం ముత్తిరెడ్డికుంట 19వ వార్డు కౌన్సిలర్ పత్తిపాటి నవాబ్ సోదరుడైన పత్తిపాటి నాగయ్య (65 సంవత్సరాలు) అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు ఉదయాన్నే స్వర్గస్థులయ్యారు. ఫర్టిలైజర్ బజార్‌కు చెందిన జైని సుశీల (80 సంవత్సరాలు) మరియు గాంధీనగర్‌కు చెందిన కొత్తపల్లి సైదులు (75 సంవత్సరాలు) వృద్ధాప్యంలో కన్నుమూశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, వారి పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైరం సంపత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మాక్దూమ్ పాషా, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బల్లెం అయోధ్య, ఎండి. షోయబ్, జోజి, పునాటి లక్ష్మీనారాయణ, జాస్తి రాంబాబు, చిన్నప్ప, అశోక్, శివరాం, చంటి, శరత్, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 27:(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామానికి చెందిన తండా జంగయ్య కు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని అన్నారు.అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పేదవారికి ఆపద వచ్చినా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో సహా సహకారాలు ఎల్లప్పుడూ అందుతాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ధైర్యం,ఒక భరోసా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగాం గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మునుగోడు నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు బైకని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు..సట్టు తిరుమలేష్

రాజపేట,డిసెంబర్27(నిజంచెపుతాం) భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రాజపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ.దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంగా వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థిక రంగ నిపుణుడుగా తన



విద్యత్తునుప్రదర్శించారని కొనియాడారు.రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా రెండు పర్యాయాలు ప్రధానిగా చెరగని ముద్ర వేసుకొని అందరి మన్నలను పొంది ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చిన గొప్ప దూరదృష్టి కలిగిన నేతను కోల్పోవడం నిజంగా దురదృష్టకరమన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ ఉద్యమ సమయంలో కేసిఆర్ అనేక సందర్భాలలో తోడ్పాటు అందించర ని తెలంగాణ రాష్ట్ర సాధనలో మన్మోహన్ సింగ్ పాత్ర కూడా చెరగని అధ్యాయం అన్నారు.భారతదేశంలో విశిష్ట వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరం ఉన్నారు.ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్,బొంగొని ఉప్పలయ్య,బెడిదే వీరేశం, నాగిర్తి గోపి,సందిల వెంకటేష్,గజ్జల రాజు,రాములు నాయక్,బూర్గు భాగ్యమ్మ,ఏమ్మా భాస్కర్,పంబకరుణాకర్, పంజాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

గట్టుప్పల్,డిసెంబర్27,(నిజం చెబుతాం):గట్టుప్పల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జగన్నాథం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భంగా సంతాపం ప్రకటించి వారి ఫోటోకి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండలం ఉపాధ్యక్షులు రావుల రవి రమేష్,మునుగోడు మండల అసెంబ్లీ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్.మహమ్మద్అబ్బాన్,తదితరులు,పాల్గొనడం జరిగింది



# మహానేతకు ఘన నివాళులు



## -బత్తుల లక్ష్మారెడ్డి నేతృత్వంలో రాజీవ్ భవన్‌లో మన్మోహన్ సింగ్ స్మరణ"

మిర్యాలగూడ డిసెంబర్ 27(నిజం న్యూస్ )భారతదేశ మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డా. మన్మోహన్ సింగ్ అకాల మరణానికి సంతాపం ప్రకటిస్తూ,శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,భారతదేశ ప్రధానిగా నెహ్రూ తర్వాత వరుసగా 10 ఏళ్లు ప్రధానిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ గారిది. 1990లో దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకున్న సమయంలో ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, దేశ ఆర్థిక సంస్కరణల పునాది వేశారు.ఆయన ప్రధానిగా చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన కలిగింది. మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు వారు ప్రధానిగా తీసుకున్న నిర్ణయం అత్యంత కీలకమైంది."ఇలాంటి మహనీయుడి ఆశయ సాధనలో మనమందరం కృషి చేయాలి. ఆయన మృతితో దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఏర్పడింది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేత

## - పన్నాల ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి



మోటకొండూరు: డిసెంబర్ 27(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన రంగు నర్సింహ ఇటీవల ఆరోగ్యంతో బాధపడుతూ... మరణించారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే శుక్రవారం రోజు పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి అనంతరం ఆయన మాట్లాడుతు...బాధపడవద్దు ఎప్పుడు మీకు అండగా ఉంటానని భరోసాని కల్పిస్తూ...వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పల్ల జితేందర్ రెడ్డి,మండల కార్యదర్శి క్యాసగల మహేందర్,బూత్ అధ్యక్షులు మల్లం కృష్ణ, శిగ యాదగిరి,ఆలేటి నర్సిహులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయం




మునుగోడు డిసెంబర్ 27 (నిజం న్యూస్): భారతదేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మహానేత దేశానికి ఎనలేని సేవలు అందించి భారతదేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం వార్త అత్యంత బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా దేశానికి సేవలందించరన్నారు. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరని ఆయన సేవలను కొనియాడారు. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేశారన్నారు.ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించరాన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపీపీ పొలగోని సత్యం,ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి లింగయ్య,మాజీ సర్పంచ్ లు జాల వెంకన్న, పాలకురి యాదయ్య,ఎస్సీ సెల్ మునుగోడు మండలం అధ్యక్షుడు గాదేపాక అంజయ్య,ఎండీ అన్వర్,కుంభం చేన్నా రెడ్డి,సోమగోని రమేష్,సాగర్ల లింగ స్వామీ,జిట్టగోని యాదయ్య తది తరులు పాల్గొన్నారు

# మేఘన్న అభయ హస్తం అందజేత



రేవల్లి మండల రిపోర్టర్ 27 (నిజం చెపుతాం) రేవల్లి మండలం బండరాయపాకల గ్రామంలో వీరపాగ జమ్మలయ్య తండ్రి మషన్న తేదీ 26.12.2024 నాడు చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం ఉమ్మడి మండల లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సత్య శీలా రెడ్డి కి తెలియజేయగా వారు వెంటనే మన వనపర్తి ఎమ్మెల్యే గౌ శ్రీ మేఘా రెడ్డి కి చెప్పగా మెగా రెడ్డి అభయాసం ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దాసు బాలస్వామి, మాజి సర్పంచ్ దుబ్బ రమాదేవి సుబ్బారెడ్డి కొత్తకోట అనురాధ రవి గారు గంగసాని రాజవర్ధన్ రెడ్డి, మిద్దె రాములు అలియాస్ స్వామి, తలారి రాజు, గోపాల వెంకటయ్య, టైలర్ శ్రీను, బెటర్ లింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా ముఖచిత్ర కాలమాని ఆవిష్కరణ



## - అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ముఖచిత్ర కాలామానిని ఆవిష్కరించిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబం.మార్కెట్ చైర్మన్,మాజీ స్టేట్ బోర్డ్ మెంబర్, మరియు ఆటో కార్మికులు.కాలమానిని ఆవిష్కరించిన వారందరూ మాట్లాడుతూ, వనపర్తి చరిత్ర గురించి ఒక క్యాలెండర్లో రూపకల్పన చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను అభినందిస్తూ, ఇలాంటి ప్రయోగం ఎవరూ చేయలేదని జిల్లా నలుమూలల ఉన్న చరిత్ర కలిగిన ప్రతి ఫోటో దాని వివరాలు పొందుపరుస్తూ క్యాలెండర్ ఇలా కూడా చేయవచ్చా అని నిరూపించిన ఐక్యవేదిక కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిఎస్సి విశ్వేశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ మాజీ బోర్డు మెంబర్ తిరుమల మహేష్, కౌన్సిలర్ ఖాజా,రామ్ రెడ్డి, నరసింహ,కొత్తగొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, కే.బి నరసింహ, సతీష్, రాములు,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు..!!

## - మన్మోహన్ సింగ్ కి అశ్రునివాళి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.
## - సామాజిక కార్యకర్త, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా. ఎండి. ఆరిఫుద్దీన్.



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ డిసెంబర్ 27 ( నిజం చెపుతాం ):- భారత దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడు.పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ ఆనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పాటు జరిగింది.మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి 1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు.ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్ అని డా. అరిఫుద్దీన్ అన్నారు.

# భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




గోపాల్పేట్ మండల రిపోర్టర్ తేదీ 27 శుక్రవారం (నిజం చెబుతాం)గోపాల్ పేట్ టౌన్ శివన్న,వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతికి భారీ నష్టం”గా అభివర్ణించారు.“డాక్టర్ మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీకి, దేశానికి ఒక గొప్ప ప్రతీక. స్వాతంత్రం అనంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో అతని కీలక పాత్ర చిరస్థాయిగా గుర్తించబడుతుంది,అని వారు.వ్యాఖ్యానించారు.దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు.1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, సమాచార హక్కు చట్టం వంటి కీలక సంస్కరణలకు పునాది వేశారు.తన రాజకీయ జీవితంలో భారత ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో డాక్టర్ సింగ్ ముఖ్య భూమిక పోషించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంతక్రియలు రేపు జరగనున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ టౌన్ ఉపాధ్యక్షులు మంగదొడ్డి నాగ శేషు యాదవ్, మాజీ ఎంపీపీ శేఖర్, కేతేపల్లి వెంకటయ్య,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,కొంకలి కృష్ణయ్య,శ్రీరాములు, బ్యాగరి శాంతయ్య,అబ్దుల్లా,పార్థు, కావెల రాములు,బైండ్ల భాస్కర్,కొంకలి మల్లేష్,ఉప్పరి యాదగిరి,తెలుగు బాలయ్య,కొంకల వెంకటేష్,నాగరాజు, శ్రీశైలం,శివాలు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన బండరాయిపాకుల గ్రామస్తులు

రేవల్లి మండల రిపోర్టర్ 27 (నిజం చెపుతాం) రేవల్లి మండలం బండరాయిపాకుల గ్రామంలో దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా సేవలందించిన దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ఆయన ప్రవేశ పెట్టిన అనేక విప్లవాత్మక సంస్కరణలు అమలు చేయడం లో భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ పరిపాలన విధానంలో ఎన్నోమార్పులు చేసి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో యు పి ఏ -2 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు తెలంగాణ ప్రభుత్వం తరుపున వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆలోచనతో బండరాయిపాకుల ముంపు గ్రామంలో వారి యొక్క చిత్ర పటానికి పూలమాలలతో గ్రామ



కాంగ్రెస్ పార్టీ కమిటీ తరుపున మన్మోహన్ సింగ్ కి ఘన నివాళి అర్పించారు

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన రావుల

## - మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు.నేను 2002 నుండి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా మరియు ఫ్లోర్ లీడర్ గా పనిచేశాను. మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు.ఆ సందర్భంగా.. సభలో నేను లేవనెత్తిన పలు అంశాలను ప్రస్తావిస్తూ... ఆయన చెప్పిన సమాధానాలు నాకు ఇంకా గుర్తున్నాయి. నా పదవి కాలం చివరి రోజు ముగింపు సందర్భంగా.. ఆయన సభలో చెప్పిన మాటలు నేను ఎప్పటికీ మర్చిపోలేను.అసమాన్య ఆర్థిక వేత్తను,పరిపాలన దక్షుడిని దేశం కోల్పోయింది.వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# పోలీస్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్...



కాకినాడ, డిసెంబర్ 27 (నిజం ప్రతినిధి): వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ జిల్లాలోని పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్.ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని, అత్యాధునిక ఎస్ఎమ్-5, గ్లాక్ పిస్టల్, రివాల్వర్ మొదలగు ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.వివిధ ఆయుధాల పనితీరును, సామర్థ్యాన్ని పరీక్షించి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా ఈ రోజు ఉదయం స్థానిక పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ లో నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ సందర్భంగా ఎస్పీ గారు అత్యాధునిక ఏకే -47, ఇన్సాస్,ఎల్ ఎం జి.ఎస్ఎమ్-5 తదితర లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. జిల్లాలో పోలీసు అధికారులు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో ఏ ఎస్ పి సుష్మిత, ట్రైనింగ్, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్, శ్రీనివాస్ ఎస్ టి పి ఓ, పెద్దాపురం శ్రీ హరిరాజు, ఇతర డీఎస్పీలు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ ప్రత్యేక పాత్ర పోషించారు

## - భారతదేశ ఆర్థిక అసమాన్యుడు అస్తమించడం దేశానికి తీరని లోటు -ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదింపజేసిన ఆర్థిక అసమాన్యుడు..భారతదేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను రూపొందించిన మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హస్తమయం దేశానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా..33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినాయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఎన్నో ఆర్థిక సంస్కరణలు, చేపట్టి భారతదేశ అభ్యున్నతికి, దేశ ఆర్థిక పురోగతికి నిబద్ధతగా పాటుబడిన గొప్ప నాయకుడని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

## - పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము.దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావికేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు.నిజాయితీ, మంచితనం,సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలి ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా,ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదు,ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనది.ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయి.దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు.సహనశీలిగా,వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడు. డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోతారు.దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయింది.వారి కుటుంబానికి నా అశ్రు నివాళి.పాల్గొన్న నాయకులు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ మత్స్యకార దివ్యాంగుల ఎన్ ఎస్ యు ఐ వక్ఫ్ బోర్డ్ సభ్యులు ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి భరోసా

## - మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెవుతాం)పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కావాలి పెద్ద నాగన్న భార్య కావలి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కావాలి పెద్ద నాగన్న కుటుంబంతో న్యాయవాది వృత్తిలో ఉన్నప్పటి నుంచి ఉన్నాను అనుబంధాన్ని గుర్తు చేశారు. నాగన్న కుమారులకు తండ్రిని బాగా చూసుకోవాలని నిరంజన్ రెడ్డి చెప్పడం జరిగింది.

# మాజీ ప్రధానికి ఘన నివాళి



వలిగొండ డిసెంబర్ 27 (నిజం చెపుతాం) భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్ బోస్, చెరుకు శివయ్య, కాసుల వెంకన్న, వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, వల్లెర్ల రాజు కుర్షిద్, మల్లం ఉపేందర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన గణ మన ఆలపించిన రోజు



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 27: రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జనగణమన ఆలపించిన రోజు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1911 డిసెంబర్ 27న జనగణమన గీతాన్ని రాశారన్నారు. కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో ఈ గీతాన్ని ఆలపించారని అన్నారు. చాలా కాలం వరకు ఈ గీతం పెద్దగా వెలుగులోకి రాలేదని అన్నారు. 1919 ఫిబ్రవరిలో మన రాష్ట్రంలోని మదనపల్లిలో స్వరపరిచారని అన్నారు. ఈ గీతాలాపన కు 55 సెకండ్లు పడుతుందని వెంకటేశ్వరరావు తెలిపారు. తొలితగా రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, సూర్య ప్రకాష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 27 : రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధానమంత్రి ,ప్రఖ్యాత ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సమావేశం చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆర్థిక వేత్తగా ప్రధానిగా దేశానికి గొప్ప సేవ చేశారని అన్నారు. 1932 సెప్టెంబర్ 26న అవిబాజిత భారతదేశ పంజాబ్లో జన్మించారని అన్నారు. 10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా సేవలందించారని బుద్ధరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కే సూర్య ప్రకాష్ ఇతరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్

## - ఆయన మృతికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,)డిసెంబర్ 27:నిజం న్యూస్ భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ డా.మన్మోహన్ సింగ్ దేనని, ఆయన మరణం యావత్ భారతదేశానికి తీరనిలోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధానిగా, ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని అన్నారు. ఎన్.ఆర్. ఈ. జి. ఎ.చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం -2005 ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని గుర్తు చేశారు. అలాగే విద్య హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి చట్టాలను రూపొందించి అమలు చేశారన్నారు. ఆర్థిక రంగంలో డా. మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమని, ఓ రాజనీతిజ్ఞుడు, గొప్ప ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని, ఆయన అందించిన సేవలను కొనియాడారు. స్వర్గీయ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసిన.. ఇంజ నరేష్



రాజపేట,డిసెంబర్27(నిజంచెపుతాం)రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూర్య( సీతక్క)ని ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని మంత్రికి వివరించారు.ఆలేరు నియోజకవర్గానికి అధికనిధులు కేటాయించాలని మంత్రికి విన్నవించారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఈవీఎంలుకు పటిష్ట భద్రత..





## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 27:-.ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేశ్‌బీ కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా(తెదేపా), ఎస్.అప్పారావు(బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైసీపీ ఆందోళన...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), డిసెంబర్ 27:-కూటమి ప్రభుత్వం హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే పెంచిన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శుక్రవారం నగరంలో ఉన్న వైసీపీ కార్యాలయం నుంచి రామారావు పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందన్నారు విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలపై బారాలు వేయడమేనన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ పార్టీ అధ్యక్షుడు జగన్ సీఎంగా ఉన్న సమయంలో 9గంటలు నిర్వీరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. చంద్రబాబు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చేజిక్కించుకుని కేవలం తాను, తన మనుష్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తు చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటీగా ఉన్నారని ప్రజలకే బాబు పాలనపై క్లారిటీ లేదని కన్నబాబు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, మాజీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇ ప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేశారు.

# గడచిన 5 యేళ్ళ కాలంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనుడు వైయస్ జగన్ -ఎమ్మెల్యే నల్లమిల్లి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )డిసెంబర్ 27..చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంఛార్జ్.. నిజం న్యూస్.విద్యుత్ చార్జీలు పెంపు మీద రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేయమని జగన్మోహన్ రెడ్డి పిలుపునివ్వడం అంటే తాను తుగ్లక్ కి ఏమాత్రం తీసిపోను అని నిరూపించుకోవడం లాంటిదే అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు.తాను పెంచిన విద్యుత్ ఛార్జిల మీద తన నాయకుల చేతనే ధర్నా చేయించుకోవడం అనేది ఒక విచిత్రమైన పరిస్థితి అని ఎద్దేవా చేశారు.బహుశా స్థానిక నాయకులకు కూడా రాష్ట్రంలో ఏం జరుగుతుంది అనేది అవగాహన లేదని విమర్శించారు.చార్జీలు ఏ విధంగా పెంచబడ్డాయి, ట్రూ అప్ చార్జెస్ అంటే ఏంటి? ఈ ఆర్ సి ఏ విధంగా డైరెక్షన్స్ 2021 నుండి 2024 వరకు ఇచ్చింది అనేది వారికి అవగాహన లేదని ఈ ఆర్ సి ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.. ఈ పాపం వైసిపిదే. జగన్మోహన్ రెడ్డి దే అని స్పష్టం చేశారుఇవేమి తెలియక దున్న పోతు ఈనింది అంటే దూడ ని కట్టండి అన్నట్లు గా వైసిపి నాయకులు ముందుకు వెళుతున్నారని విమర్శించారు.ఈ ఆర్ సి ఆదేశాలు 20021-2024 కి ఏ విధంగా ఉన్నాయి అనేది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.20021-22 కి ఏపీ ఈ ఆర్ సి ట్రూ అప్ చార్జీలు అప్రూవ్ చేసింది 3082 కోట్లు, 2022-23 కి 6073 కోట్లు, 2023-24 కి 11000 కోట్లు.. మొత్తం దాదాపు ఇరవై వేల కోట్లు ట్రూ అప్ చార్జెస్ అదనపు భారం ప్రజల పై వేశారని తెలిపారు.అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నాడు ఏపీ ఈ ఆర్ సి ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేసారు.ఆనాడు ఏపీ ఈ ఆర్ సి ఈ ఆదేశాలు 2024 డిసెంబర్ నుండి అమలు కావాలి అని చెప్పిందని, ఇది ఎవరి పాపం అనేది ధర్నా చేస్తున్న నాయకులు సమాధానం చెప్పాలని నిలదీసారు.2014 లో లోటు విద్యుత్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితే 2019 నాటికి మిగులు విద్యుత్ స్టేట్ గా ఏపీ ని చంద్రబాబు గారు తీర్చిదిద్దారని అన్నారు.దాన్ని 10,000 లోటు కి జగన్ తీసుకువెళ్లారని పేర్కొన్నారు.జెన్ కో %డ% ట్రాన్స్ కో లను సర్వనాశనం చేసిన ఘనత జగన్ దే అని ఘాటుగా వ్యాఖ్యణించారు.యూనిట్ రూ 5 కి జెన్ కో ని విద్యుత్ లభిస్తుంటే కమీషన్ల కోసం 8 రూపాయలకి పొరుగు రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేసింది అప్పట్లో జగన్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.ప్రజలపై భారం పెంచడానికి ఇన్ని తప్పులు చేసిన జగన్ మోహనరెడ్డిదా ఈపాపం? లేక కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వందా చెప్పాలని సవాల్ విసిరారు.ఎన్నికలలో ప్రజా వ్యతిరేకతకు భయపడి ఈ ఆర్ సి ఆదేశాలను ఈ ఆర్ సి చేతనే డిసెంబరు 2024 నుండి అమలు చేయాలని చెప్పించిన ఘనుడు వైయస్ జగన్ అని అన్నారు.తన ఐదేళ్ళ పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి నేడు ధర్నాలు చేయించడం అంటే తుగ్లక్ చర్యగా భావించాలని పేర్కొన్నారు.ఇక్కడ రైతులు గురించి మాట్లాడుతున్న నాయకులకి గత ఐదేళ్ళూ ప్రేమ ఏమైపోయిందని ప్రశ్నిస్తున్నానని అన్నారు.మొన్న రైతు వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం అవలంభిస్తుందని ఆయన చేసిన హడావిడికి రైతుల నుండి స్పందన కరువైతే సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తోక ముడిచారని విమర్శించారు.గత ఐదేళ్ళలో ధాన్యం కొనుగోలులో వైసీపీ నాయకులు దిగిమింగిన సొమ్మెంతఅని ప్రశ్నించారు.సింగంపల్లి,ఈలకొలను షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను అమ్ముకోవడం వాస్తవం కాదా?అని నిలాదీసారు. గడచిన ఐదేళ్ళలో ఇక్కడ విద్యుత్ రంగం మౌళిక వసతుల కోసం మీరు చేసింది ఏంటి అని ప్రశ్నించారు.జమిలీ ఎన్నికలంటే ఏంటి? అసెంబ్లీ ఎన్నికలంటే ఏంటి? పార్లమెంటు ఎన్నికలు అంటే ఏంటో వైసీపీ నాయకులకు అవగాహనే లేదని జమిలీ ఎన్నికలు 2029 లో జరుగుతాయాని, అప్పుడు కూడా కూటమి ప్రభుత్వమే అధికారం దక్కించుకుంటుంది స్పష్టం చేసారు.కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సముద్ర తీరాన తాబేలు సంరక్షణకై పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి






కాకినాడ, డిసెంబర్ 27 (నిజం ప్రతినిధి): జిల్లాలోని చిత్తడి నేలల(వెట్ ల్యాండ్స్), సముద్ర తాబేలు పరిరక్షణకు అటవీ, మత్స్య, మెరైన్ పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో జిల్లా అటవీ అధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి, మత్స్య, మేరైన్ పోలీస్, కోస్ట్ గార్డ్, కాకినాడ పోర్ట్, పరిశ్రమలు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. చిత్తడి నేలలు సంరక్షించాల్సిన ఆవశ్యకత, చిత్తడి నేలల గుర్తింపు, ప్రయోజనం, కోరింగ వన్యప్రాణుల అభయారణ్యం యొక్క ఎకో- సెన్సిటివ్ జోన్ కోసం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీ, ఆలివ్ రిడ్లీ తాబేళ్లు మరణాలు తగ్గించడం వంటి అంశాలపై ఈ సందర్భంగా కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిత్తడి నేలలు పరిరక్షణ, నిర్వహణ నియమం-2017 ప్రకారం కాకినాడలో చిత్తడి నేలలను నోటిఫై చేయాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలకు అనుకుని ఎక్కువ రోజులు పాటు నిల్వవ ఉంచుకుని ఈ చిత్తడి నేలలలో అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి చాల అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లాలోని చెత్తడి నేలల ఆవశ్యకత ప్రయోజనాలను గుర్తించి వాటి పరిరక్షణక అటవీ, మత్స్య, మేరైన్ పోలీస్, పరిశ్రమలు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కోరింగ వన్యప్రాణుల అభయారణ్యం యొక్క ఎకో- సెన్సిటివ్ జోన్ మాస్టర్ ప్లాన్ తయారీ కోసం తిరువనంత పురంలోని పర్యావరణ అభివృద్ధి కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జల చర జీవులలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఎంతో వైవిధ్యంతో కూడుకున్నవని, వీటి మరణాలు నిరోధించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సముద్ర తాబేలు గుడ్లు పెట్టడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ నుంచి మే నెల వరకు సముద్ర తీరానికి వస్తూ ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో చేపలు పట్టే వలలు, ట్రాలర్లలో ప్రమాదవసత్తు చిక్కుకొని మరణాలు సంభవిస్తున్నాయన్నారు. సముద్ర తాబేళ్ళ మరణాలను నివారించేందుకు డిసెంబర్ నెల నుంచి మే నెల వరకు సముద్ర తాబేలు గూడు కట్టే ప్రదేశాలు చుట్టూ ఐదు కిలోమీటర్ల వ్యాసార్థంలో మెకనైజ్డ్ ట్రాలర్ల ద్వారా చేపల వేటాడకుండా అటవీ, మెరైన్, కోస్ట్ గార్డ్, మత్స్యశాఖల విభాగాలు సముద్రంలో నిరంతరం ఉమ్మడి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ప్రధానంగా సముద్ర తాబేలులను సంరక్షించేందుకు ప్రత్యేకంగా టేడ్ పరికరాన్ని ఉపయోగించడం ద్వారా తాబేళ్ల ప్రాణాలు సంరక్షించవచ్చన్నారు. ఈ టేడ్ పరికరం వినియోగించకుండా సముద్రంపై వేటాడే బోటుల నిషేధం మత్స్యకారులపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం పీహెచ్.గణపతి, కాకినాడ ఫారెస్ట్ రేంజ్, కోరంగి ఫారెస్ట్ రేంజ్ అధికారులు దీప్తి, వరప్రసాద్, కాకినాడ పోర్టు అసిస్టెంట్ కన్జర్వేటివ్ అధికారి వెంకటేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైసీపీ ఆందోళన...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), డిసెంబర్ 27: కూటమి ప్రభుత్వం హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే పెంచిన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శుక్రవారం నగరంలో ఉన్న వైసీపీ కార్యాలయం నుంచి రామారావు పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందన్నారు విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలపై బారాలు వేయడమేనన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ పార్టీ అధ్యక్షుడు జగన్ సీఎంగా ఉన్న సమయంలో 9గంటలు నిర్వీరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. చంద్రబాబు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చేజిక్కించుకుని కేవలం తాను, తన మనుష్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తు చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటీగా ఉన్నారని ప్రజలకే బాబు పాలనపై క్లారిటీ లేదని కన్నబాబు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, మాజీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇ ప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేశారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అయ్యప్ప స్వామికి భక్తులు స్వహస్తములచే ఘనంగా పూజలు అభిషేకాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27(నిజం చెపుతాం)శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు సహస్ర కళాశాభిషేకము 1246 కలశంలతో స్వామివారికి భక్తుల స్వహస్తములచే అయ్యప్ప స్వామికి అభిషేకాలు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రికర్యులు గారి దివ్య కరకమలములచే మరియు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో అత్యంత వైభవోపేతంగా కార్యక్రమం నిర్వహించబడింది మరియు మండల పూజలు ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ సుదర్శన హోమం పూర్ణాహుతి,ధ్వజ అవరోహణము,మైసి సంవారము,కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమాల్లో అయితరాములు ఆలయ వ్యవస్థాపక చైర్మన్,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరథ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్,కౌన్సిలర్ రత్నపురం బలరాం, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బుక్క శ్రీనివాస్,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్,వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ,బెల్దే వెంకటేష్ ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం,గురు స్వామి కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని,చీకటిమల్ల రాములు గురుస్వామి పాలకుర్తి వేణుమాధవ్, అయితే శ్రీనివాస మంచుకొండ వినోద్, పసుపు నూరి నాగభూషణం గాద శ్రీనివాస్, చింత రవి, రావుల శ్రీధర్,చందా మహేందర్ గుప్తా, కొడిత్యాల నాగరాజు, తన్నీరు శ్రీనివాస, జిల్లా వెంకటరమణ,ఎర్రం రాజు,శంకర్,పోకల సోమన్న జీడిగం లక్ష్మయ్య,సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్, కార్యక్రమంలో సుమారుగా 1200 భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ నేత జూకంటి ప్రవీణ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట,డిసెంబర్ 27(నిజంచెవుతాం) రాజపేట మండల కేంద్రంలోని లక్ష్మీ కమ్యూనికేషన్స్ అండ్ ఇంటర్నెట్ సెంటర్ ప్రొప్రైటర్ జన్నె బాలరాజు రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను శుక్రవారం మండల కేంద్రంలోని స్వామీ వివేకానంద కూడలిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు వస్పరి సుధాకర్, మీస బాల మల్లయ్య,చీర మహిపాల్,బాల్దా సిద్దులు,రేగు సిద్దులు,మాయ కోటి రాజు, బైర పాండు,ఎమ్మ బీరప్ప,ఎమ్మ శ్రీను,దయ్యాల శ్రీను, శివ, చేట్కూరి కుమార్,బోడ పట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట బీజేపీ బూత్ అధ్యక్షులు నియామకం



రాజాపేట, డిసెంబర్27 (నిజంచెవృతాం) భారతీయ జనతా పార్టీ బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాద్, సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్, మండల ఎన్నికల ఇంచార్జ్ మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామంలోని రెండు బూత్ లకు సంబంధించి, 105 బూత్ అధ్యక్షుడుగా ఒరుగంటి నాగరాజు, 106 బూత్ అధ్యక్షుడుగా ప్యాట నగేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి,నాయకులుభీమ గాని శివ, బొమ్మగాని కార్తీక్,గౌర నరసింహులు,పవన్,రాము,సంగం రవి,ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు...

వెల్గటూర్ డిసెంబర్ 27(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మన్మోహన్ సింగ్ సంతాప సభను నిర్వహించి, వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శైలందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్ అని, ఆయన మృతి దేశానికి తీరని లోటనీ,ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారనీ, భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారనీ ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారనీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి,గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, మెరుగు మురళి గౌడ్, శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్, దుంపటి సత్యం, గుమ్ముల వెంకటేష్, శ్రీనివాస్, రాజయ్య,దావుల శేశి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమ్మూరి



జనగాం జిల్లా డిసెంబర్ 27 (నిజం చెప్తాం): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, ఆర్థికవేత్త, డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, కౌన్సిలర్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాకీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరించిన రాచాల యుగందర్ గౌడ్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ టోర్నమెంటులో పాల్గొనేటువంటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హాకీ జట్టుకు బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో క్రీడా దుస్తులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం పేరుతో నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ టోర్నమెంటుకు సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్ హాకీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించే అవకాశం నాకు వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నానని తెలిపారు.రాష్ట్రస్థాయి హాకీ సీఎం కప్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పసుపుల మన్యం, ప్రధాన కార్యదర్శి బోలెమోని కుమార్ కోశాధికారి నిరంజన్ గౌడ్, సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షులు గాలిగల్ల సాయిబాబా, కాంగ్రెస్ నాయకులు అక్కల మహదేవన్ గౌడ్, సాయిబాబా, ఆనంద్, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల కు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తా...

### - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( నిజం న్యూస్)గురువారం నారాయణపేట జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మహబూబ్ నగర్ ఎంపీ డీకె అరుణ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరానికి చేరుకొని వారికి మద్దతు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.మీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో మీ తరపున పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ రతంగ్ పాండ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యా గౌడ్,బీజేపీ నాయకులు సత్య యాదవ్ రఘువీర్ యాదవ్ సమగ్ర శిక్ష ఉద్యోగుల జాక్ చైర్మన్ ఎల్లా గౌడ్, అల్తాఫ్, విజయ, గౌరమ్మ, రాజేశ్వరి, రాములు, హర్షద్, రవి, కృష్ణ కుమార్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన 'ఆర్థిక మంత్రి'- మన్మోహన్ సింగ్:సింగపురం ఇందిర...



ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఇన్చార్జి స్టేషన్ ఘనపూర్ సింగపురం ఇందిర తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## జిల్లాకు సైనిక స్కూల్ మంజూరు చేయాలి

### - కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు తపస్ వినతి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లాకు సైనిక పాఠశాలను మంజూరు చేయాలని, ఆదాయపన్నులో మార్పులు చేర్పులు జరిగేలా కృషి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పార్లమెంట్ సభ్యురాలు అరుణ కి వినతి పత్రం సమర్పించారు. గురువారం నారాయణపేటకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( నిజం న్యూస్)దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటుని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో శుక్రవారం నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పార్టీ కార్యాలయం(సివిఅర్ భవన్)లో మరియు స్థానిక జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశానికి గుర్తింపు తీసుకువచ్చిన ప్రపంచ ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్ అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని గా విద్యా హక్కు చట్టం,పౌర సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ, ఆహార భద్రత తదితర చట్టాలను అమలు చేసిన గొప్ప దార్శనికుడు మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలను కొనియాడారు. 1983లో ఆర్బిఐ గవర్నర్ గా పనిచేశారన్నారు. 1991 నుండి1996 వరకు స్వర్గీయ ప్రధాని పివి నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. భౌతికంగా వారు దూరమైనా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించారని, వారి ఆశయాలను నెరవేర్చందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పునరాంకితం అవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్. నాగరాజు,యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కోట్ల. రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బోయ. శరణప్ప,సీనియర్ నాయకులు బోయ. రమేష్,యూసఫ్ తాజ్ డా. సాయిబాబు,మారుతీ,అనుపూర్ సునీల్,ఎరుకలి వెంకటయ్య, ంవికిరంణ్, చిట్టెం. సత్యేంరెడ్డి, పెంరంపల్ల శంకర్,వెంకటప్ప,కార్తీక్,సిద్దు,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన గంధం రాములు



### - ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు

– ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 27 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు మాట్లాడుతూ..ఆబారతదేశ మాజీ ప్రధాని, గొప్ప ఆర్థికవేత్త, గొప్ప మానవతావాది, పరిపాలన దక్షుడు,మితశ్వభావి మన్మోహన్ సింగ్ గారు1990 లో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉంటే పీవీ నర్సింహా రావు ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉండి దేశానికి ఘట్టి ఆర్థిక పునాదులు వేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్.అతను ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశానికి దేశ రాజకీయాలకు పరిపాలనకు మార్గ దర్శకుడు అయినాడు.నేడు మన్మోహన్ సింగ్ మరణించడం చాలా బాధాకరం. మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునివాలి.

## వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### - అదనపు (రెవిన్యూ) కలెక్టర్ బెన్ షా లం.




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( నిజం న్యూస్)వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని అదనపు కలెక్టర్ బెన్ షాలం అన్నారు.మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారు ల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్ లో అర్జీ దాఖలు చేసి న్యాయ పరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టలని అన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని నకిలీ వస్తువుల మోసాల నుండి బయటపడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమని అన్నారు. వినియోగదారుల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి సుదర్శన్, డి. ఈ. ఓ.గోవింద్ రాజ్, డిప్యూటీ సీఈవో జ్యోతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలను జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి అందజేసిన ఎలక్షన్ సహా ఇంచార్జ్

**- వేములకొండ సోమశేఖర్ గౌడ్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27( నిజం చెబుతాం)భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం, హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఎలక్షన్ సహా ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, పోతగాని గోపాల్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంతి మీ వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 ( నిజం చెబుతాం) ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డితీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు .మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని అన్నారు,

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 ( నిజం చెబుతాం )పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ శబరీ గార్డెన్ నందు నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు నిండుగా ఉండాలని,ఆ అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రసాన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,ఇతర నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి వార్షికోత్సవ పూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 27 ( నిజం చెబుతాం )నాచారం సావర్కర్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపం తెలిపిన మందముల పరమేశ్వర్ రెడ్డి,యువజన నాయకులు ఆకారపు అరుణ్ పటేల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27( నిజం చెబుతాం)భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గంలో రామంతాపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రేస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి మల అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం

**- పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 ( నిజం చెబుతాం) కాప్రా డివిజన్ సాయిరాం నగర్ సాయిబాబా నగర్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హోమం, కలిశాభిషేకము, కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తుని చాటుకున్నారు చుట్టూ పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది తదుపరి 2000 మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి,జాయింట్ కోశాధికారి ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, అన్న ప్రసాదం వల్లమాల ప్రవీణ్ సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, షేర్ మణెమ్మ, రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్ వివిధ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

# 1, 350 కిలోల గంజాయిని పట్టుకున్న ఉప్పల్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నెంబర్ 27 ( నిజం చెబుతాం)డీపీ ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు మరియు ఏ ఈ ఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో శుక్రవారం సాయంకాలం ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఉప్పల్ మల్లాపూర్ లో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని పెద్ద చెరువు, నాచారం లో పట్టుకున్నారు %ూా%1: చవన్ సతీష్ %ూ/శీ%. చావన్ రతన్, %=/శీ%. మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (1.350) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఆంధ్ర నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు.దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.కేసులో పాల్గొన్న అధికారులు1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్2. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్3. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్**



తుంగతుర్తి ప్రతీది డిసెంబర్ 27 నిజం చెపుతాంమాజీ ప్రధాని ఆర్థిక తత్వవేత్త మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్.. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలందించిన మన్మోహన్.. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు.. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు.. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు.. 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు.. ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్..ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన కొనియాడారు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్ పెదబోయిన అజయ్ కుమార్ గంగరాజు యాదవ్, మాచర్ల అనిల్, నల్లు రామచంద్రారెడ్డి కటకం సూరయ్య రాములు యాదవ్, కొండా రాజు, బొంకూరి రమేష్ తప్పెట్ల శంకర్ మిట్ట కడుపుల అనుకు ప్రవీణ్ రెడ్డి నవీన్ రంజిత్ కుమార్ కటకం శ్రీనివాస్ వెంకన్న తదితరు నాయకులు పాల్గొన్నారు...

# ఆర్థిక సంస్కర్తకు అశ్రునివాళులర్పించిన టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ



హుజూర్ నగర్ డిసెంబర్ 2 7 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించి 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టి 5 సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించి 33 ఏళ్ళ పాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగి1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పదేళ్ల సేవలందించిన నవ భారత నిర్మాతఆధార్ కార్డుల జారీ, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం చేసిన దార్శనికుడు చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని దేశం గర్వించదగిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త డా.మన్మోహన్ సింగ్ కి తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అశ్రునివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో టీజేఏసూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జానీ, కొల్లోజు నాగేంద్రా చారి బయ్యారపు రవీంద్ర నందిగామ నాగేందర్ కొత్తపల్లి మధుసూదన్ గొట్టే వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి బెల్లంకొండ గురవయ్య గౌడ్



హుజూర్ నగర్ డిసెంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్ నేషనల్ హైవే అధికారులను, పోలీసు అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గోపాలపురం నుండి బూరుగడ్డకు యూటర్న్ తీసుకునే ప్రాంతంలో వేగ నియంత్రణ, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణను అరికట్టాలన్నారు. ఇటీవల కాలంలో వేగ నియంత్రణ సూచిక బోర్డులు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతో యువకులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు పోలీసు అధికారులు చోరవ తీసుకుని జాతీయ రహదారిపై వేగనియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 ( నిజం చెబుతాం )చెట్ల కొమ్మలను కత్తిరించడం సబ్‌స్టేషన్ నిర్వహణ షెడ్యూల్ కారణంగా 1.11 కేవీ ఎగవుడ్ ఫీడర్ 28.12.2024న 10:00 %ూవీ% నుండి 13:00 %ూవీ% వరకు 33/11 %ఖు% స్ట్రీట్ నంబర్ 8 ఎస్ ఎస్ నుండి క్రింది ప్రాంతాలకు స్టేడియం రోడ్, ఐ డి ఏ మున్సిపల్ కార్యాలయం మొదలైనవి 2. స్టేడియం ఫీడర్, డి.28.12.2024 సమయానికి విద్యుత్తు అంతరాయం. 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు ఉప్పల్ స్టేడియం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ మొదలైనవి 33/11కేవీ స్ట్రీట్‌నో 8 సబ్‌స్టేషన్ నుండి వెలువడే ఫీడర్.ఎం నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్ఙ ఎస్ఎస్ పీడీసీఎల్ ఉప్పల్ విభాగం.సీసీ నుండి ఎస్ ఈ /డి ఈ /ఏ డి ఈ తెలిపారు,

# ఉప్పల్ రింగ్ రోడ్ లో సైలెన్సర్స్ పై స్పెషల్ డ్రైవ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (నిజం చెబుతాం) ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో సైలెన్సర్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, 13 సైలెన్సర్ కేసులు బుక్ అయినాయని ఎస్హెచ్ఓ లక్ష్మీ మాధవి తెలిపారు, ఆర్ఎస్ఐ నరేష్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వాసవి క్లబ్ నూతన అధ్యక్షులు ఎన్నిక



**- వాసవి క్లబ్అధ్యక్షులుగా ఈగ శ్రీనివాసరావు .**

నేరేడుచర్ల డిసెంబర్ 27 ( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలో 2025వ సంవత్సరానికి గాను వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వాసవి క్లబ్ నూతన కమిటీ కి నియమాక పత్రం అందజేశారు. నూతన అధ్యక్షులుగా ఈగ శ్రీనివాస్ రావు కార్యదర్శి అయిత కృష్ణ సుమంత్ కోశాధికారులగా నకిరకంటి వంశీకృష్ణ గ నూతన సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గురువారం సాయంత్రం అసోసియేషన్ భవన్ లో ఎన్నుకోవడం జరిగింది ,వాసవి క్లబ్ వారు 2025 గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి కి1010 ఫారమును నూతన అధ్యక్షులకు కార్యదర్శి కోశాధికారి క్లబ్ కొత్త కమిటీకి అందడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి క్లబ్ సభ్యులు గెల్లి లక్ష్మీ నరసింహారావు , జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ ఆర్యవైశ్య పెద్దలు కందిబండ శ్రీనివాస్ , తడకమల్ల స్వామి, గోళ్ళ సుధాకర్, కట్టమూరి మధు రాచకొండ రవికుమార్, చందా కిషన్ మురారి శెట్టి రమేష్ , వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# చేనేత ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు గా ముశం వేంకటేశ్వర్లు



హుజూర్ నగర్ డిసెంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక సూర్యపేట జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశంలో నూతన చేనేత ఐక్యవేదిక కమిటి నీ రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నుకోగా ఆ కమిటీలో గౌరవ అధ్యక్షులు గా ముశం వేంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు. ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు గ ఎంపిక కావడం పట్ల హుజూర్ నగర్ నియోజకర్గ పద్మశాలిసంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసినకాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ డిసెంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు మాట్లాడుతూమాజీ ప్రధానమంత్రి వర్యులు డాక్టర్ మన్మోహన్ సింగ్ తుది శ్వాసని విడిచి అనంత లోకాలకు చేరటం భారత దేశ ప్రజానీకానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ మహనీయుడి ఆత్మ దైవ సన్నిధికి చేరి శాంతి చేకూరాలని పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు ఎర్రగాని నాగన్న అరుణ్ కుమార్ దేశ్ముఖ జక్కుల మల్లయ్య ఎండి అజిత్ పాష జక్కుల మల్లయ్య సాముల శివారెడ్డి తేజావత్ రాజా ముక్కంటిమరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి వైఎస్ఆర్సిపి నాయకులు



భద్రాచలం డిసెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పురుషోత్తపట్నం వేటపాక మండలం,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీముఖ్యమంత్రి,వైఎస్ఆర్సిపిరాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో విద్యుత్ సబ్ స్టేషన్ లు ముట్టడిలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంత బాబు,మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి,మరియు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజల సమక్షంలో విద్యుత్ సబ్టేషన్ను ముట్టడించి,రాష్ట్ర ప్రజల మీద పడ్డ విద్యుత్ భారాన్ని వెంటనే తగ్గించాలని,ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్నటువంటి 200 యూనిట్ల సబ్సిడీనిమళ్లీతిరిగిపునరుద్ధరించాలని,మరియు కూటము ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వెంటనే సూపర్ సిక్స్ పథకాలను హామీ చేయాలని, వంటి నినాదాలు చేసి వెంటనే విద్యుత్ చార్జీలను తగ్గించాలని రంపచోడవరం సబ్ స్టేషన్ డిఇ కి ప్రజల సమక్షంలో అనంత బాబు,మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, వినద పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి ,,జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, శీలం నాగేశ్వరరావు,( వైఎస్ఆర్సిపి మండల నాయకులు) గుడిమల్ల నాగలక్ష్మి ( మండల మహిళా కార్యదర్శి) ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు...

**- ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా అభివృద్ధి శూన్యం....**

**- అమరవీరుల త్యాగ స్ఫూర్తితో జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు.....!**

**- పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు......!**




భద్రాచలం డిసెంబర్ 27 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సమగ్ర అభివృద్ధి కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎం జిల్లా మూడో మహాసభ తీర్మానం చేసిందని జిల్లా సమగ్రబ్ధికోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి భద్రాచలం పర్యటనకు వచ్చిన మచ్చ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక చందర్రావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలపై పాత్రికేయులతో మచ్చ మాట్లాడారు.ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.....!ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పేరుతో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఉపయోగ మాత్రం శూన్యంగా ఉందని సంవత్సరకాల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా జిల్లా పరిస్థితి తయారైందని మచ్చ ఆరోపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలలో హడావుడి తప్ప అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని భద్రాచల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకేపరిమితంఅవుతున్నాయనిఅన్నారు.అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్ రూములు నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ సర్వే అందరికీ అందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మాటే కనపడటం లేదని అన్నారు.జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తరలించడం సరైనది కాదు...!లిస్థానికంగా ఉన్న నీటి వనరులని సద్వినియోగం చేసుకొని జిల్లాని సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించటం సరైనది కాదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవటం జిల్లా ప్రజలను మోసం చేయటమేనని స్పష్టం చేశారు. ఇక్కడ లభించే సహజ వనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకి దక్కాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.రామాలయ అభివృద్ధితోపాటు కరకట్టను పునర్మించాలిపర్యాటక కేంద్రంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ అభివృద్ధితో నిర్వాసితులౌ తున్న స్థానికులకు నష్టపరిహారాన్ని అందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూపించాలి. అదేవిధంగా రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు పొడవు పెంచడంతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడాలనీ. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో తీసుకొస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఐదు పంచాయతీలను తిరిగి తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకు రావాలని అన్నారు.అమరవీరుల త్యాగస్ఫూర్తితో జిల్లా కార్యదర్శి బాధ్యతలులిఉద్యమాలలో ఏ స్థాయికి ఎదిగిన భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని,ఈ ప్రాంత అమరవీరుల త్యాగస్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాధితులను స్వీకరించాను. అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాఅని. 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడో మహాసభలో కార్యదర్శి తోపాటు నూతన కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొని బృహత్రా బాధ్యతను మాపై మహాసభ పెట్టిందన్న విషయాన్ని మర్చిపోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు ఈ పత్రికల సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మరో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపట్ల నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.



భద్రాచలం డిసెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశానికి ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా రాజ్యసభ సభ్యుడిగా,వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నత బాధ్యతలు నిర్వహించిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపట్ల నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, చుక్కా సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, చెగోండి శ్రీనివాస్, బండారు నాగేశ్వరరావు, ఒగ్గె రమణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రసమళ్ళ రాము, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, కొప్పుల రాజా, మహిళలు మైధిలి బి, రసూల్ బి, రాజేశ్వరి, రూపా దేవి, తుమ్మల రాణి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూకప్.చారిత్రాత్మకమైంది...

**- తోటమల్ల బాలయోగి ,నెహ్రూ కప్ వ్యవస్థాపకులు**



భద్రాచలం డిసెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో ప్రతి ఏటా నిర్వహించే నెహ్రూ కప్ చారిత్రాత్మకమైందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి వ్యాఖ్యానించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీలో సుందర స్వప్నంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక భారత దేశంలోనే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా 29 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఇందుకు కారణం భద్రాచలం క్రికెట్ ప్రేమికులే అన్నారు. నెహ్రు కప్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు తమ క్రికెట్ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలనుఅధిరోహించారని తెలిపారు.ప్రస్తుతం భారత మహిళ అండర్ 19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష కూడా నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబాద్ హెచ్.సి.ఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ తదితరులకు కూడానెహ్రూకప్,స్ఫూర్తిదాయకమన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో నెహ్రూ కప్పు ది ఒక పెద్ద రికార్డు అని, ఇన్నాళ్లపాటు ఈ టోర్నమెంట్ జరగటానికి స్థానికుల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు.నెహ్రూ కప్ ను విజయవంతం చేయండిఎస్.కె అజీమ్, నెహ్రూ కప్ సలహాదారులు భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్. సలహాదారులు ఎస్కె అజీమ్ కోరారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నెహ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు. ఆదివారం నుంచి క్రికెట్ పోటీలు దాట్ల శ్రీనివాసరాజు, నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూకప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నెహ్రు కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు తెలిపారు. ఈనెల 27 నుంచి టోర్నమెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో 29వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఎప్పట్లాగానే నెహ్రూ కప్ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీకి వన్నెతెచ్చిన టోర్నమెంటు నెహ్రూ కప్ అని వ్యాఖ్యానించారు రసవత్తరంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలుఎస్ కే సలీం,నెహ్రూ కప్ కన్వీనర్ నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, సమీప ఛత్తీస్గఢ్ నుంచి రాష్ట్రం నుంచి కూడా పేరుందిన క్రికెట్ జట్లుసారిటోర్నమెంట్లోపాల్గొంటున్నాయని నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం తెలిపారు. ఈ ఏడాది 21 టీములకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే మైదానాన్ని సిద్ధం చేశామని తుది ఏర్పాట్లపై నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్ధు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్ బాబు, విద్యాసాగర్, పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన



## ్పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన భారతదేశపు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభలో పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే పాయం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిగ్బాంతిని గురి చేసిందని దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కురపాటి సౌజన్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె...

**- పెండింగ్ వేతనాలు చెల్లించాలి**

**- మల్టీపర్పస్ వేతనం రద్దు చేయాలి**

**- కనీస వేతనం 26,000 ఇవ్వాలి**

**- ప్రమాద బీమా సౌకర్య అమలు చేయాలి**

**- కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ అధ్యక్షులువెలగపల్లి. జాన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గల 14 పంచాయతీ కార్మికులు చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నప్పటికీ గత నాలుగు నెలల నుంచి జీతం ఇవ్వకపోవడం చాలా దారుణమని వెలగపల్లి. జాన్ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ అధ్యక్షులు అన్నారు. కార్మికలు రెండు రోజుల నిరసన దీక్షలలో మాట్లాడుతూ కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తానని ఆమె ఇవ్వడం జరిగింది. స్థానిక అధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇవ్వవలసిందిగా వెలగపల్లి జాన్ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డిమాండ్ చేశారు. చా లిచాలని జీతాలతో కార్మికులు పని చేస్తున్నప్పటికీ కార్మికులకు జీతాలు ఇవ్వపోవడం చాలా దారుణం ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేగా దృష్టికి కూడా తీసుకుపోయి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అనడం జరిగింది. పి వీరభద్రం మండల సెక్రెటరీ ఐఎన్టియుసి వెంకన్న పాల్గొన్నారు.

## 28 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయండి

**- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**




తిరుమలాయపాలెం డిసెంబర్ 27 నిజం చెప్పుతం న్యూస్,,రాజకీయ సైతాంతిక పరంగా ఒకే ఎజెండాతో కొనసాగుతున్న రెండు న్యూడెమోక్రసీ ల కలయిక విప్లవ శ్రేణులకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేందర్ ప్రసాద్ అన్నారు ఈరోజు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం చర్చలు అనంతరం 2013 చీలిక తర్వాత అనేక విధాలుగా విడిపోయిన న్యూడెమోక్రసీ ఇప్పుడు ఒకటవబోతోందనీ ఈ విలీన సభకు ముందస్తుగా ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సును జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం లో వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఈరోజు మండల కేంద్రంలో జనరల్ బాడీలో వారు మాట్లాడుతు దేశంలో అర్థవలస అర్థ భూస్వామ్య విధానం కొనసాగుతుందని దాన్ని అంతం చేయటం కొరకు ప్యూడల్ వ్యవస్థను రద్దు చేయాలని మహత్తర పోరాటంలో ముందుకు సాగుతూ రెండు న్యూడెమోక్రసీ ల కలయిక జరగబోతుందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయక విప్లవాన్ని విజయవంతం చేయాలని ఏకైక లక్ష్యంతో ప్రతిఘటన పోరాట లైన్ ఏకైక మార్గమని రేపు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు కలయిక భారతదేశానికి వన్నె తెచ్చే విధంగా జరగబోతుందని వారు అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకం భారతదేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు అన్నారు ఈ కలయిక భారతదేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి మేలు జరుగుతుందని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రేణులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, పరం వెంకటేశ్వర్లు, పేరాల శ్రీకాంత్, పాముల మోహన్రావు, భాస్కర్,కుసుమా తదితరులు పాల్గొన్నారు,

# భద్రత నియమాలు పాటించాలి సంఘం వెంకట పుల్లయ్య





భద్రాచలం డిసెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి రా మెటీరియల్ సి సి ఏ ఆఫీస్ నందు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట్ పుల్లయ్య భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన ఐటీసీ అధికారులు .తొలత మొక్కలు నాటి మొక్కలు ప్రతి ఒక్కరు కూడా ఏదో ఒక సందర్భంలో ఒక్క మొక్కను ప్రతి ఒక్కరు నాటాలనివిలువునిచ్చారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో ముఖ్యమైనదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలని అప్పుడే ప్రమాదాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రమాదం జరిగితే ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం మొత్తం కూడా సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి భద్రత ఏ విధంగా పాటించాలో వివరించారు. ప్రతి ఒక్కరు కూడా వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ నియ మనిబంధనలు ఆచరించాలని అప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని సూచించారు.

# ఎం కిరణ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ రావటం అభినందనీయం

### -బి సి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం



భద్రాచలం డిసెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణానికి చెందిన ఏంబాలనర్సారెడ్డి,సుబ్బలక్ష్మి ,దంపతుల ద్వితీయ కుమారుడు ఎన్ కిరణ్ కుమార్ కు నోయిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ పై పీహెచ్డీ చేసినందుకుగాను గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా బండారు చంద్రరావు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతవహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిరణ్ కుమార్ పార్టీ కుటుంబం నుంచి వచ్చినవ్యక్తికావడంఅభినందనీయమని అన్నారు.లైన్స్ క్లబ్ తరపున యోగి సూర్యనారాయణ,పి సీతారామిరెడ్డి, రోటరీ క్లబ్ తరఫున ధారా బాలాజీ, డాక్టర్ రమేష్ బాబు, భద్రాచలం సిటీ కేబుల్ ఎండి కోడూరు సత్యనారాయణ, భద్రాచలం ప్రముఖులు ఈ గాదే మాధవరెడ్డి, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు,రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ, లాయర్స్ సంఘం నాయకులు ఎంవి ప్రసాద్ రావు,నేలపట్ల భాస్కర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ భద్రాచలం వాసి అయిన ఎం కిరణ్ కుమార్ గౌరవ డాక్టరేట్ పొందటం ఎంతో మంచి పరిణామం అని, భద్రాచలం కి దక్కిన అరుదైన సత్కారమని అన్నారు. ఎం కిరణ్ కుమార్, భార్య జోష్నాలనుఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, ఎం .బి.నర్సారెడ్డి,గడ్డం స్వామి, సున్నం గంగా, వై వి రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, యన్ .లీలావతి, జి జీవనజ్యోతి, ఎస్ డి ఫిరోజ్, ఎంవిఎస్ నారాయణ, కొలగాని రమేష్, డి రాఘవయ్య, ఎస్ భూపేందర్,రత్నం, చాట్లా శ్రీనివాస్ ,మచ్చ రమాదేవి, ఏజ్ గౌతమి, ఏ కనక శ్రీ, రాధా, ఎం నరసింహ రెడ్డి, ఎం చిన్న నరసింహారెడ్డి, ఎం విజయలక్ష్మి, ఎస్ సుబ్బమ్మ, ఇంకా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు

### - తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య




భద్రాచలం డిసెంబర్ 27 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : భద్రాచలం నియోజకవర్గం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయంలో దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల, సంతాపం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించే కార్యక్రమం భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన రాజకీయం, ఆర్థిక రంగాలలో దేశానికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తన సానుకూల ఆలోచనలతో, ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ పాత్ర అనన్యమని అభిప్రాయపడ్డారు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# ఘనంగా సీపీఐ శతాబ్ది వేడుకలు...

### - ఎందరో త్యాగాల,పోరాటాలకు చిహ్నమే ఈ ఎర్రజెండా
### - వారి త్యాగాలతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి
### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మణుగూరు పట్టణంలో గురువారం ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహిం చారు. గ్రామ గ్రామాన ఎర్రజెండాలు తోరణాలు అలం కరించి సిపిఐ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా, పట్టణంలో సుమారు 50 జెండాలు ఎగు రవేశారు.బొగ్గుముట., గుమస్తాల సంఘం లెనిన్ నగర్ బాపనకుంట (మణుగూరు) రామజవరం, సామా యిగూడెం, తదితర గ్రామాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య హాజరై ఎర్రజెండాలు ఎగురవే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించిందని, జైలుకు కూడా వెళ్లినటువంటి సందర్భాలు కోకోలలాన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం దేశంలో అంతరాలు లేని సమాజం కావాలని అంటరానితనం నిర్మూలించాలని దున్నేవానికే భూమి కావాలని, భూసంస్కరణలు తీసు కురావాలని అనేక ఉద్యమాలు నిర్వహించినటువంటి పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణాలో రజాకారులను తుదిమిట్టించడానికి తెలంగాణ సాయుధ పోరాటం నడిపి సుమారు 4500 మంది ప్రాణత్యాగం చేశారని . వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొన్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా నేనని వారన్నారు. పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా అందరూ ఇంటో పండగ లాగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. పార్టీ పుట్టిన రోజు సందర్భంగా వంద సంవత్సరాల శతజయంతి సందర్భంగా కేకలను కట్ చేసి అందరికీ పంచారు. ఈనెల 28వ తేదీన మణుగూరులో జరుగు పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం కు ప్రతి ఒక్కరూ తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక్ నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మి కుమార్ ఏఐటీయూస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, వై రాంగోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతా రాములు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి కామారావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, పాయల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ బాడిన సతీష్, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ జక్కుల రాజబాబు, కార్యవర్గ సభ్యులు! కనితి సత్యం, వజ్రా వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల ఆర్యక్ష కార్యదర్శులు బోలగని సమ్మక్క దుబ్బాకనిర్మల, సుజాత, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్యులు బాల సత్యనారాయణ సురేందర్ రెడ్డి. తూపుడు. శీను తోపుడు గోవిందు కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, భీమరాజు కృష్ణ, దండగుల బాబు కణతాల కోటయ్య, ప్రవీకీ, సురేందర్, వీరన్న, ముంద కోటి, యనమల సుధాకర్, అనేకమంది గ్రామ శాఖ కార్యదర్శిలు ముఖ్యులు మహిళలు యువకులు ఈ జెండా పండుగలో పాల్గొన్నారు.

# భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్



శేర్లింగంపల్లి నల్లగండ్ల శుక్రవారం27 (నిజం చెపుతా%శీ% న్యూస్ )శేరిలింగంపల్లి నియోజకవర్గం,అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా నివాసి శ్రీమతి.మంజుల గారు చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి,ఈరోజు వారికి మంజూరు అయిన 60,000/- చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పట్వారీ శశిధర,వెంకన్న,శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు...

# మన్మోహన్ సింగ్ మృతి.. కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





చర్ల డిసెంబర్27(నిజం న్యూస్ ) మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని టిపిసిసి సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. నాయకులు. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి గారు మాట్లాడుతూమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అన్నారు,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా శ్రీమతి సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నానని సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి

### - శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్



శుక్రవారం డిసెంబర్27 ( నిజం చెపుతా%శీ%న్యూస్)- మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ సంతాపంబెంగుళూరు : : మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ప్రధానిని గొప్ప ఆర్థికవేత్తలు, నాయకులు, సంస్కర్త , అన్నింటికంటే మానవతావాది అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని, అన్నింటికీ మించి నిర్ణయం తీసుకోవడంలో మానవీయ స్పర్శతో గుర్తించబడ్డారని విజయ్ కుమార్ పేర్కొన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని, రాజకీయ , ప్రజా జీవితానికి మర్యాద , తరగతి ఎంత అవసరమో చూపించాడు. మాజీ ప్రధాని మృతితో భారతదేశం ఒక గొప్ప కుమారుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థిక రంగ నిపుణుడిగా తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు. పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దు బిడ్డగా కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు. అనంతరం మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

# భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ. డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమదించడం దేశానికి తీరని లోటు






### - జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్..

శేర్లింగంపల్లి నల్లగండ్ల డిసెంబర్ 27( నిజం చెపుతాం న్యూస్ )భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ.డాక్టర్.మన్మోహన్ సింగ్ పరమదించడం దేశానికి తీరని లోటుకి??శే?? శ్రీ.మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,సంతాపం తెలిపారు..భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక వ్యవస్థతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన వ్యక్తి అని,పది సంవత్సరాలు దేశ ప్రధానిగా సేవలందించి గొప్ప నాయకుడిగా నిలిచారు అని,నేడు వారి మరణం దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.కృష్ణ,మిరియాల రాఘవరావు,కృష్ణ ముదిరాజ్, మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపిసి మెంబర్,మన్నెపల్లి సాంబశివరావు,ప్రభాకర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గఫర్,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ గౌడ్,సంగారెడ్డి,రవి కుమార్,కార్తీక్ గౌడ్,వెంకట్ రెడ్డి,పోచమ్మ,శివ గౌడ్,యాదగిరి,లక్ష్మణ్,బాలరాజ్ ముదిరాజ్,భారత్,జావీద్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముషారఫ్,శివానంద రెడ్డి,సుస్మిత,యూత్ నాయకులు దేవేందర్,సంతోష్, నవీన్,సాంబయ్య, కిషోర్,కృష్ణ,యాదయ్య,సుధాకర్,నజీర్,వెంకటేష్ ముదిరాజ్,అశోక్ రెడ్డి,రాజు,జయ సాయి,సతీష్,మహిళలు పార్వతి,జయ,మౌనిక,నాగమ్మ,కల్పన,స్వాతి రెడ్డి ఇతర నియోజకవర్గ నాయకులు,మహిళలు,యూత్ కాంగ్రెస్ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రంగారెడ్డి జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరియు టీబీ అలర్ట్ ఇండియా వారి సంయుక్తంగా




షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 27 కొత్తూరు మండల్ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరియు టీబీ అలర్ట్ ఇండియా వారు సంయుక్తంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు పారిశ్రామిక వాడ నందు రవి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు వారి స్టాఫ్ పర్సన్స్ కు కాంట్రాక్ట్ వర్కర్స్ కు అందరికీ టీబీ చాతి ఎక్స్ రే పరీక్షలు %×ాాఎ ఖీశీతీ ఎదీ% ప్రాజెక్ట్ ప్రతినిధులతో నిర్వహించడం జరిగింది ఈ కంపెనీ మేనేజ్మెంట్ వారి కంపెనీలో పనిచేసే కార్మికులకు టిబి అవేర్నెస్ కార్యక్రమం చాలా ఉపయోగకరం కార్మికులకు మంచి జరుగుతుంది దగ్గు జ్వరం బరువు తగ్గడం ఉన్నవారికి స్థానిక షాద్నగర్ కమ్యూనిటీ హాస్పిటల్ నందు టీబీ పరీక్షలు అక్కడ కూడా జరిపించుకోవలెను అని సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొత్తూరు ఆశ వర్కర్స్ మరియు ఏంటి ఈ పి స్టాఫ్ షఫీ రవికుమార్ మరియు టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధులు రంగారెడ్డి జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ సింగిరెడ్డి వినోద్ మరియు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

# సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలి

గార్ల, డిసెంబర్ 27, నిజం న్యూస్:-మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని,గార్ల,రాంపురం పాకాల ఏరుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,తెలంగాణ జన సమితి డిమాండ్, చేయడం జరిగింది,గార్ల మండల కేంద్రంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపగాని శంకర్రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫేస్ వన్ కాలువను బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉల్లంఘించి నిర్మాణాన్ని చేపట్టకా పోవడం తో ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయాన్ని చేయడం జరిగిందని డాక్టర్ శంకర్రావు అన్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయిన సీతారామ ప్రాజెక్ట్ ఫేస్ వన్ కాలువ నిర్మాణం చేపట్టి ఏజెన్సీ ప్రాంతానికి త్రాగు సాగునీరు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, సీతారామ ప్రాజెక్ట్ ఫేస్ వన్ కాల్వ గురించి మాట్లాడకపోవడం బాధాకరం అని శంకర్రావు తెలిపారు. మంత్రులు సైతం ఈ కాలువ నిర్మాణం పై



ఉదాసీనతగా వ్యవహరించడం తగదన్నారు. మున్నేరు ప్రాజెక్టు నిర్మాణంలో కూడా టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు 50 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మున్నేరు ప్రాజెక్టును నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ వారి ప్రభుత్వం సరైన రీతిలో స్పందించి ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లను చేయాలని డిమాండ్ చేశారు. మరియు గార్ల, రాంపురం పాకాల ఏటిపై ఐ లెవెల్ బ్రిడ్జిని నిర్మిస్తామకి ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీహై లెవెల్ బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజల రవాణా అవసరాలను తీర్చి కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని శంకర్రావు తదితరులు డిమాండ్ చేశారుఈ సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారక రామారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం కన్వీనర్ బట్టు రవీంద్రనాయక్, రఘునాథపాలెం మండలం కన్వీనర్ ఉన్నాం సతీష్ కుమార్ గార్ల మండలం కన్వీనర్ ఎడ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జరిగే సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి




మాడ్గుల డిసెంబర్ 27 (నిజం చెపుతాం): సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా పదో మహాసభలు ఈనెల 28,29 తేదీలలో ఇబ్రహీంపట్నంలోని భారత్ గార్డెన్ లో జరగనున్నాయి.ఈ మహాసభలకు సిపిఎం పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు మాడ్గు మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు కట్ట అంజయ్య తెలిపారు.ఈ మహాసభలకు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...




గండిపేట్, డిసెంబర్ 27 (నిజం చెపుతాం): నవభారత నిర్మాణ రూపశిల్పి, పరిపాలన అధ్యక్షుడు, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఆర్థికవేత్త స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని హైదరాబాద్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంతోష్ గౌడ్ అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు లంగర్ హౌస్, రింగ్ రోడ్డు లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి, గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన దర్శనికుడు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించిన మహానేత మన్మోహన్ సింగ్ అని అన్నారు. షేక్పేట్ లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు ఈ సందర్భంగా షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఏ చిన్న మచ్చలేని మంచి నాయకుడని ఆయన కొనియాడారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక వ్యవస్థతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన వ్యక్తి అని అన్నారు. పది సంవత్సరాల దేశ ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ గొప్ప నాయకుడని తెలిపారు. నేడు వారి మరణం దేశ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగం, ఎం అశోక్, సోని, గీత, దయానంద్, బాలు, రఘు, భాస్కర్, చంటిబాబు, ఆకుల చంద్రశేఖర్, పరమానందం, కూరాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి సంతాపం

**- కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్, వివేక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27,( నిజం న్యూస్).అనారోగ్యంతో డిల్లిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల బాధాతప్త హృదయంతో కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్. వివేక్ తన సంతాపాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన్మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు.1990ల ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. రూపాయి విలువను తగ్గించడం, పన్నులను తగ్గించడం, ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి సంస్కరణలు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముఖ చిత్రాన్ని మార్చాయని ఆయన గుర్తు చేశారు.దేశ పురోగతికి ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి 1987లో పద్మవిభూషణ్ అదేవిధంగా 1993లో యూరోమనీ ద్వారా ఆర్థిక మంత్రి ఆఫ్ ది ఇయర్గా సత్కరించిందని అన్నారు.ఇటీవలికాలంలోభారతదేశం-యుకె సంబంధాలకు ఆయన చేసిన కృషికి లండన్లోని ఇండియా-యుకె అచీవర్స్



ఆనర్స్ ద్వారా లైఫ్టమ్ అచీవ్మెంట్ అవార్డును ప్రకటించి ఆయనను సత్కరించదని గుర్తు చేశారు.ఈ విషాద సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.భారతదేశ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, అతని దూరదృష్టి ఆయనలోని నాయకత్వ లక్షణాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. మకుటం లేని ఆ మహామనిషికి స్వర్గ ప్రాప్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనంగా.. నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నిజం చెపుతాం.రామగుండం డిసెంబర్ 27.భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో..ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి,దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. మన్మోహన్ సింగ్, మృతి పట్ల సంతాపం తెలుపుతూ..ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా.. ఎదుగుతూ,దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి, భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు, ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని, ఆర్థిక మంత్రిగా నియమించి, దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ.. అంచలంచలుగా ఎదిగి, ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి, ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం,1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి, 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి, దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాల్లో,ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు,దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారథ్యంలో.. తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారనీ, ఎమ్మెల్యే, రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు.ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్, కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి ప్రజాసేవ పట్ల, అంకిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు, తన సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభజన అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ...



**- సన్నిధానంలో రోజు ఒక అవతార అలంకరణ...**

గండిపేట్, డిసెంబర్ 27 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ సంఘం దేవాలయం సన్నిధానంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు సన్నిధానంలో మఠాధిపతి రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో గురుస్వామి లింగారెడ్డి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నిధానంలో ప్రతిరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి, బాల మురళి కృష్ణ, మహా విష్ణు భగవాన్, మత్స అవతారం లో విష్ణు స్వామి, పాండురంగ విట్టల భగవానుడి చిత్ర అలంకరణ అందరిని ఆకట్టుకుంది. ప్రతిరోజు సదా స్వామి ఈ చిత్రాలను అలంకరించడంతో స్వాములతో పాటు భక్తులు అందరూ ఆయనను అభినందించారు. గురుస్వాములు ప్రభాకర్ రెడ్డి, భరత్, శ్రీనివాసులతోపాటు భక్తులందరూ పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల 22వ రోజు సమ్మెకు సంఘీభావం తెలిపిన వికలాంగులు....

**- వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు హనుమంతు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27,( నిజం న్యూస్)మానుకోటలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల 22వ రోజు సమ్మెకి సంఘీభావం తెలియజేసిన వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు హనుమంతు, మాట్లాడుతూ, సీఎం విద్యాశాఖ చాలా గొప్పది అలాంటి విద్యా శాఖలో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యావంతులైన సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని మాటిచ్చారు. ఆ మాటను సంవత్సర కాలంగా మర్చిపోయారు. ఇప్పుడు సమగ్ర శిక్ష విద్యలు గత సంవత్సర కాలం నుంచి వివిధ దశలలో నిరసనలు తెలియజేస్తూ వినతిపత్రాలు అందిస్తూ ఈ రాష్ట్రంలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వ అధికారులకు అందరికీ వినతి పత్రాలు



సమర్పించడం జరిగింది. అయినప్పటికీ వారి సమస్య పరిష్కారం కాలేదు. ప్రజాపాలన చేస్తున్న మీరు వీరు కూడా ప్రజలే కదా విద్యాశాఖను మునుముందుకు తీసుకెళ్తున్న వీరిని మీరు ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయండి 19 కుటుంబాల్లో వెలుగునింపండి జీవితాంతం మిమ్మల్ని సమగ్ర శిక్ష ఉద్యోగులు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు. ఒకవేళ కాలయాపన చేసి వారి సమస్యను పక్కదారి పట్టించే విధంగా మీరు గనక ప్రయత్నం చేసినట్లయితే రేపు జరగబోయే సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యాచరణలో వికలాంగులమైన మేము కూడా వారికి సహకరిస్తూ ముందుంటామని మిమ్మల్ని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా నాయకులు ఉపేందర్ ప్రవీణ్ ఉప్పలమ్మ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న 16 కేజీబీవీల ప్రత్యేక అధికారులు సమగ్ర శిక్ష వివిధ విభాగాల ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో గార్లలో మన్మోహన్ సింగ్ కు నివాళులు




గార్ల, డిసెంబర్ 27, నిజం న్యూస్:- గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో ఒడుదొడుకలు అనుభవిస్తూ దేశ ప్రధాని స్థాయికి ఎదిగి దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలందించారు. ఆర్బిఐ గవర్నర్, రాజ్యసభ సభ్యునిగా, దేశ ఆర్థిక మంత్రిగా పి.వి నరసింహారావు, మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉంచిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. దేశ ప్రజలు గర్వంగా చెప్పుకోదగ్గ స్థాయికి డాక్టర్ మన్మోహన్ సింగ్ మన నుంచి మన దేశానికి తీవ్ర లోటుగా ఎమ్మెల్యే గోరం కనకయ్య తెలిపారు. వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విరి వెంట కాంగ్రెస్ మండల అధినేత, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, మాజీ జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీ, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, హతిరం, కోలా కుమార్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్,చిలకబాబు, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు షైక్ యాకూబ్ పాషా, భూక్యా బాబులాల్, అందనాల రాజీవ్, లెనిన్ , సురేష్, గుగులోత్ శ్రీను, రాంసింగ్, రామ్ కుమార్, రాము, వెంకటేశ్వర్లు, వీరస్వామి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మౌనం పాటించి సంతాప సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కి సొంత భవనాలు

**- నిర్మించాలని ఎమ్మెల్యే జిఎస్ఆర్ కి వినతి పత్రం**

**- ఎమ్ఎస్ఎఫ్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్**

**- ప్రభుత్వ మెనూ ప్రకారం హాస్టల్స్ లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 27: భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్తన్న గారిని మర్యాద పూర్వకంగా కలసిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ గౌరవనీయులైన ఎమ్మెల్యే ని కలిసిన అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ బహుజన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్నటువంటి స్టూడెంట్



మేనేజ్మెంట్ హాస్టల్ కి సొంత భవనాలు నిర్మించాలని జిల్లా కేంద్రంలో అద్దె భవనాల్లో ప్రైవేట్ బిల్డింగ్స్ లో అనేకమైనటువంటి, తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారని ఎస్సి ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ బహుజన వర్గాల హాస్టల్స్ కి విద్యార్థులకు రావలసిన పరికరాలు రావడంలేదని, విద్యార్థులకు సొంత భవనాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించి, విద్యార్థులకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించే విధంగా ఆడుకోవడానికి ఆట వస్తువులు కల్పించాలని, ప్రత్యేకంగా సొంత భవనంతో పాటు గ్రౌండ్ కూడా ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందే విధంగా చూడాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి విద్యార్థులకు ఉన్న సమస్యలు ఎమ్మెల్యేతో వివరించి మాట్లాడిన అంబాల అనిల్ కుమార్. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఉన్న సమస్యలు మొత్తం విన్న గౌరవనీయులైన ఎమ్మెల్యే గారు స్పందించారు వెంటనే జిల్లా కలెక్టర్ కి సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేస్తానని విద్యార్థులకు సొంత భవనాలు నిర్మిస్తామని హాస్టల్స్ లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందే విధంగా విద్యార్థుల పట్ల ముందు జాగ్రత్తలు తీసుకుంటామని ఎమ్మెల్యే, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులకి జిల్లాలో ఉన్న హాస్టల్స్ విద్యార్థులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ చిట్యాల మండల నాయకులు ఇసంపల్లి అమరేందర్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్టూడెంట్ అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్, రాకేష్ మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరరావు

పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 27 : తెలంగాణ చేనేత ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరరావు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాపోల్ వీర మోహన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ కోశాధికారి జల్ల రఘు నియమిక ఉత్తర్వులు జారీ చేసినారు ఈ సందర్భంగా చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పద్మశాలి జాతి శ్రేయస్సుకోసం చేనేత వృత్తి పరిరక్షణకు మరియు వివిధ వృత్తులలో ఉన్న పద్మ శాలి కుల బాంధవుల శ్రేయస్సుకోసం సంక్షేమము కోసం హర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు నా ఎన్నికకు సహకరించిన సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ కి హుజూర్నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు నేరేడుచర్ల గ్రంధాలయం చైర్మన్ జల్లా మార్కండేయ కి పద్మశాలి సంఘం కుల బాంధవులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు



